క్లుప్తంగా

బండ్లమ్మ సేవలో బాపట్ల డీఎస్పీ వెంకటేశ్వర్లు



పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారిని బాపట్ల డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రత్యేక విభాగపు సీఐ శ్రీనివాస్, బాపట్ల పట్టణ, రూరల్ సీఐలు కృష్ణయ్య, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆలయ సాంప్రదాయం ప్రకారం వారికి శేషవస్త్రాన్ని అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి



రేపల్లె రూరల్: వాహనాలు నడిపే సమయంలో తమతో డ్రైవింగ్ లైసెన్స్‌లతో పాటు వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సైతం తమతో ఉంచుకోవాలని ఎస్ఐ అబ్దుల్ రజాక్ అన్నారు. పట్టణంలోని పద్మావతి థియేటర్ సెంటరులో ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వాహన చోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. లైసెన్స్, వాహన పత్రాలు లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్‌లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేయటంతో పాటు తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



బాపట్ల: లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని చర్మ వ్యాధుల క్లినిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చర్మ, దంత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన కనిపించింది. క్లబ్ అధ్యక్షుడు శిఖరం పణిరాజాసైన్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డాక్టరు ఎస్ఎస్ హక్, ఎస్.ఎం.హక్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మొత్తం 300 మందికిపైగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ ఎంఎస్పీ గోపాలం రఘుపతిరావు, అలపర్తి శ్రీనివాసరావు, యండమూరి ఉషారాణి, గణేశుల శివరామకృష్ణ, రజనీకాంత్, సంగమేశ్వర శాస్త్రి, లక్కామల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సలహా శిబిరం ప్రారంభం



తెనాలి: తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, లీగల్ సెల్ సంయుక్తంగా న్యాయ సలహా శిబిరం ఆదివారం నిర్వహించాయి. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని పద్మనాభుని కోటయ్య కల్యాణ మండపంలో ఆర్య వైశ్య సంఘాల కో-ఆర్డినేటర్ మద్దాళి శేషాచలం ప్రారంభించారు. లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు ఉచితంగా న్యాయ సలహాలతో మార్గదర్శనం చేస్తారని ఆయన తెలిపారు. దరిశి శివకోటేశ్వరరావు, గ్రంధి జయరామకృష్ణ, సంకా ఆంజనేయులు, నాగేంద్రం, జవ్వాజి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య న్యాయవాదులు, అనుబంధ కమిటీల నేతలు ఆతుకూరి పూర్ణచంద్రరావు, కర్నూరపు రఘునాథగుప్తా, మువ్వల శ్రీనివాసరావు గుప్తా, గట్టా వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కళ్ల కలకపై జాగ్రత్త అవసరం

కొల్లిపర: కళ్ల కలక వ్యాధిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వ్యాధి గురించి వివరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారిణి డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ అన్నారు. ఆదివారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, ఏఎన్ఎంలకు కళ్లకలకపై అవగాహన కల్పించారు. దుమ్మూధూళి, వేడి, చలి వల్ల కంటిలో ఇన్ఫెక్షన్ వచ్చి తద్వారా కళ్లకలక వస్తుందన్నారు. ఇది అంటు వ్యాధి కావటంతో అతి త్వరగా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. ప్రతి గ్రామంలో కళ్లకలక గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

అభయ ప్రదాయిని..



చందోలు(పిట్టలవానిపాలెం): చందోలులో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి బండ్లమ్మ దేవాలయంలో అధిక శ్రావణ మాసం చివరి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అభయ ప్రదాయినిగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, దేవాలయ ప్రాంగణంలో పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, ఆలయ ఈఓ నరసింహమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్వరరావు మురళి పాల్గొన్నారు.

చైతన్యదీప్తి 'కనుపర్తి'



వరలక్ష్మమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

బాపట్ల: మహిళలను చైతన్యపరిచి వారిని స్వాతంత్ర్య సమరంలో భాగస్వాములుగా చేసిన ఘనత కనుపర్తి వరలక్ష్మమ్మదని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టరు పీసీ సాయిబాబు పేర్కొన్నారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 45వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానికంగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. సాయిబాబు మాట్లాడుతూ స్త్రీల చేత రాట్నలక్ష్మి వ్రతాలు చేయించి, వారిలో దేశభక్తిని పెంపొందించారని తెలిపారు. గాంధీజీ శిష్యురాలిగా కడవరకు ఖద్దరు చీరలనే ధరించి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. బాపట్లలో 1933లో స్త్రీ హితైషిణిమండలిని స్థాపించి, మహిళాభ్యుదయానికి పాటుపడ్డారని తెలిపారు. ఓటు పురాణాన్ని రచించి, ఓటు హక్కు ప్రాధాన్యతను మహిళలకు తెలియజెప్పారు. ఈ విధంగా ఆమె తన జీవితాన్ని స్త్రీ జనాభ్యుదయానికి అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు బొమ్మిశెట్టి బాలాజీ, లేళ్ల సుధాకర్, పి.నాగ నవీన్, వేముల ప్రసాద్, ఉమా మహే తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



జంపనిలో మహిళకు కరపత్రం అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

జంపని(వేమూరు): ప్రతి గడపలోనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ వెలుగులు నింపారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. జంపని గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు తీరును వివరించారు. ప్రతి కుటుంబానికి అందిన లబ్ధిని వివరించి, కరపత్రాలు అందజేశారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. సుపరి పాలనను జగనన్న ప్రభుత్వం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. చందోలు డేవిడ్ విజయకుమార్, సర్పంచ్ చుండూరు పెద్ద మరియమ్మ, ఎంపీపీ యల్లమాటి మోహన్, సొసైటీ అధ్యక్షుడు గాజుల భానుప్రకాశ్, పార్టీ మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, ఎంపీటీసీ అల్లూరు యోనా, పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ బుజ్జీ, మూల్పూరు రాజేష్, మాజీ ఎంపీటీసీ టి.అంకమ్మరావు, అలపర్తి రవి, మార్కెట్ యార్డు వైస్ చైర్‌పర్సన్ షేక్.ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి
- కర్లపాలెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. కర్లపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని కొత్త ఇస్లాంపేట నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నియోజకవర్గ ప్రజలంతా హారతులు పడుతున్నారన్నారు. కర్లపాలెం గ్రామంలో ఇప్పటికే అర్హత కలిగిన వారందరికీ ఇంటి నివేశన స్థలాలు ఇచ్చామని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. గ్రామంలో శ్మశాన వాటిక రోడ్డు వెడల్పు చేయించాలని స్థానికులు కోరినట్లు ఆయన తెలిపారు. ఈ పనులను పూర్తిచేయడంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థను కూడా మెరుగుపరిచేందుకు పూర్తి స్థాయిలో దృష్టిపెడతామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి, పార్టీ మండలాధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, కో-ఆప్షన్ సభ్యుకలు అమీర్‌బేగ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆసీఫ్ ఆలీ, పరమానంద్‌కుమార్, పీవీ సురేష్, పెద శ్రీనివాస రెడ్డి, అహ్మద్‌బాషా, ఆట్ల హరిబాబురెడ్డి, కంకిపాటి నాగరాజు, మార్పు బెనర్జీ, హరిరాజు, ఎస్కే బాషా, షంషేర్, జానీ, జిలాని, కళాసి బాబు, పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు, ఉన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పిట్టలవానిపాలెం: మండల పరిధిలో గుర్తుతెలియని మృతదేహం కనిపించినట్లు చందోలు-1 వీఆర్వో చందోలు పోలీసులకు తెలిపారు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు మండలంలోని సంగుపాలెం-కోడూరు దారిలో, చందోలు మురుగు కాలువలో గుర్తు తెలియని వ్యక్తి శవం ఉన్నట్లు తెలిపారు. సుమారు 40 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉంటుందని, మృతుడు పసుపు పచ్చని మొలతాడు, తెల్లని గీతలు గల నల్లని టీ షర్టు, బ్లూ కలర్ నిక్కర్ ధరించి ఉన్నట్లు తెలిపారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 94409 00871 నంబరును సంప్రదించాలని సూచించారు.

మొక్కల పంపిణీ



తెనాలిటౌన్: నందివెలుగు గ్రామంలో మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సొసైటీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచ్ ధూళిపాళ్ళ పవన్ కుమార్ సేవా సంస్థ గౌరవాధ్యక్షుడు ధూళిపాళ్ళ సుధాకర్, చైర్మన్ తోటకూర వసంతరావు మొక్కలు అందజేశారు. సర్పంచ్ పవన్‌కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మొక్కలు పంపిణీ చేస్తుండటం అభినందనీయమన్నారు. సంస్థను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర సుబ్బారావు, సంస్థ అధ్యక్షుడు కల్యాణ సాంబశివరావు, ఉపాధ్యక్షుడు యర్రమోతు జగన్‌మోహనరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సుకూర్‌బాషా, సభ్యులు కల్యాణ కృష్ణసాగర్, చందు, పేరం హేమంత్ సాయి, మోహన కృష్ణ, కాటూరి సాంబశివరావు, సత్యనారాయణ, తిన్నలూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా స్పందన తెలుసుకునేందుకు గడప గడపకు..

- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు
- పూడివాడలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



కాసానివారిపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ మోపిదేవి

నగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకునేందుకే గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చెప్పారు. పూడివాడ గ్రామ సచివాలయ పరిధిలోని కాసానివారిపాలెం, ఎస్సీ కాలనీలో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పూడివాడ గ్రామ సచివాలయ పరిధిలో నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాల రూపంలో రూ.16.2 కోట్లను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా రాజకీయాలకు తావులేకుండా ప్రతి ఇంటికి 2 నుంచి 3 లక్షల రూపాయలను అందించినట్లు తెలిపారు. ఏ ఇంటికి వెళ్లినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నామని ముఖ్యమంత్రిగా ఆయనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గ్రామ వలంటీర్ వ్యవస్థతో సంక్షేమ పథకాలు పారదర్శకంగా నేరుగా ప్రజలకు చేరుతుంటే.. ప్రతిపక్ష నాయకులు ఆ వ్యవస్థపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరైనా పద్ధతికాదని ఎంపీ మోపిదేవి హితవు పలికారు. సచివాలయ పరిధిలోని 580 గడపలకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరప్రతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకుడు మోపిదేవి రాజీవ్, సర్పంచ్ పాగోలు సుజాత, ఎంపీటీసీ మన్నెం పద్మావతి, వెంకటేశ్వరావు, పద్యాల బుల్లియ్య, జాలాది మునియ్య, సునీల్, శ్రీనివాసరావు, కోటేశ్వరావు, అధికారులు పాల్గొన్నారు.

బస్సు ముందు బైఠాయించి సీపీఎం నాయకుడి నిరసన



వారధిపై బస్సు ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకుడు, అతని భార్య

కొల్లూరు: కృష్ణా నదిలో ట్రాక్టర్లతో ఇసుక తరలింపుపై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తుండటంపై వివాదం చోటుచేసుకుని, బస్సుని నిలువరించి నిరసన వ్యక్తం చేయడానికి దారితీసింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని చింతర్లంకకు చెందిన సీపీఎం నాయకుడు తోడేటి సురేష్ తన భార్య, కుమారుడితో ద్విచక్ర వాహనంపై వెళ్తూ.. పెసర్లంక-పెదలంక గ్రామాల నడుమ కృష్ణా నదిపై నిర్మించిన అరవింద వారధి వద్ద కొందరు ప్రైవేట్ వ్యక్తులు ప్రొక్లెయినర్ సాయంతో ఇసుక తవ్వడంపై సోషల్ మీడియాలో లైవ్ ప్రారంభించాడు. ఇసుక తవ్వకాలను వీడియో తీస్తూ.. వారధిపై ఉన్న వ్యక్తులను సైతం ఫేస్‌బుక్ లైవ్‌లో చిత్రీకరించడం ప్రారంభించాడు. ఇంతలో అక్కడున్న వ్యక్తుల్లో కొందరు తమను ఎందుకు చిత్రీకరిస్తున్నావంటూ ప్రశ్నించడంతో వివాదం చోటుచేసుకుంది. దీనితో కొత్తూరులంక నుంచి తెనాలి ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సును సురేష్ నిలువరించి, తన కుటుంబంతో కలసి బైఠాయించి సుమారు గంటపాటు నిరసన చేపట్టాడు. బస్సును అడ్డగించి నిరసన తెలపడంపై సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని ఆందోళన విరమింపజేసి, బస్సును తరలించారు. తనపై కొందరు దాడి చేసి, తన సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం లాక్కొన్నారని పోలీసుల దృష్టికి తీసుకువచ్చాడు. బస్సును నిలువరించడంపై పోలీసులు ప్రశ్నించగా తనకు భద్రత లేని కారణంగానే పోలీసులు రాకకోసం బస్సును ఆపాల్సి వచ్చిందని సమాధానం ఇవ్వడంతో ఎస్ఐ రాజ్యలక్ష్మి స్టేషన్‌కు రావాలని కోరగా, పోలీసు వాహనంలోనే వస్తామనడంతో పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు వచ్చి జరిగిన ఘటనపై పోలీసులతో చర్చలు జరిపారు. దీనిపై స్పందించిన ఎస్ఐ బస్సును నిలువరించిన సురేష్‌ను, అతనిపై దాడికి పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.

సోషల్ మీడియాలో సినిమా సమీక్షలు సహేతుకం కాదు

తెనాలి: భారీ పెట్టుబడులతో తీస్తున్న సినిమాల విడుదల రోజునే సోషల్‌మీడియాలో రివ్యూలు, రేటింగులు రావటం సినిమా పరిశ్రమకు అనర్ధదాయకమని మా-ఏపీ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. విడుదల రోజునే వచ్చేస్తున్న సమీక్షల ప్రభావంతో సినిమాల కలెక్షన్లు తగ్గిపోతున్నాయని చెప్పారు. కొన్ని సినిమాలకు స్వార్థపూరిత సమీక్షలతో నిర్మాతలు భారీగా నష్టపోతున్నారని ఆదివారం విలేకరుల సమావేశంలో అన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా వచ్చినరోజునే రివ్యూల విడుదలపై నిషేధం విధించాలని అభిప్రాయపడ్డారు. అవసరమైతే మా-ఏపీ తరపున కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. భారీ సినిమాల పరిస్థితి ఇలావుంటే, ఇక చిన్న సినిమాలకు దేవుడే దిక్కు అన్నారు. రేటింగులు ఇస్తూ రాసే రాతలతో నిర్మాతల బతుకులు మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

వ్యాయామంతో మధుమేహం నియంత్రణ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): మధుమేహాన్ని తగిన జాగ్రత్తలు పాటిస్తే అదుపులో ఉంచవచ్చని బాపట్ల శ్రీ యజ్ఞ వైద్యశాల డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సేవా సమితిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధుమేహ బాధితులు సమయానికి మిత భోజనం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజూ అన్నానికి బదులుగా రాగి, సజ్జలు, కొర్రలు, జొన్నలు లాంటి వాటిని ఆహారంగా తీసుకోవాలని వివరించారు. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయాలని సూచించారు. మొత్తం 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. శ్రీకాంత్ బెల్లంకొండ పాల్గొని ఛాతి నొప్పి, ఆయాసం, ఉబ్బసం, మలబద్ధకం, గుండె దడ తదితర రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు తిమ్మరాజు వెంకటసుబ్బారావు, పెనుమెత్సనాగరాజు, భావన్నారాయణ, వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, తూనుగుంట్ల సుబ్బారావు పాల్గొన్నారు.

'మిస్ తెనాలి' ఆడిషన్స్



తెనాలి: గుమ్మడి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సుల్తానాబాద్‌లోని స్వర్ణ ఇన్ హోటల్‌లో మిస్ తెనాలి పోటీల ఆడిషన్స్ జరిగాయి. మిస్టర్, మిస్, మిసెస్ కేటగిరీల్లో వీటిని నిర్వహించారు. ముఖ్య అతిథులు గుమ్మడి సాయివాణి, రమ్య పరుచూరి, పల్లవి, నాగమణి, సుభద్ర, సుధీర్ కొడాలి, అమ్మ ఈశ్వర్ పాల్గొన్నారు. గుమ్మడి భావన పర్యవేక్షించారు. మొత్తం 75 మంది పాల్గొన్నారని, గ్రాండ్ ఫైనల్స్ ఆగస్టు 27న జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఆసక్తి కలిగిన ఇతరులు కూడా వైల్డ్‌కార్డుతో పాల్గొనవచ్చని వివరించారు.

తెనాలి కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఎన్నిక

తెనాలి: శ్రీ వెంకటేశ్వర కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, తెనాలి నూతన అధ్యక్షుడిగా జవ్వాజి వెంకట కృష్ణారావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా అలవల వెంకట నరసింహారావు (హరి), కోశాధికారిగా కొత్తమాసు యజ్ఞప్రసాద్ గెలుపొందారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలోని కల్యాణ మండపంలో ఆదివారం సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఎన్నికలకు బింగుమళ్ల సుబ్రహ్మణ్యం, తల్లం చంద్రశేఖర రావు, మాలేపాటి నాగవెంకట సత్యనారాయణ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

ఉత్సాహంగా కళాపీఠం స్వర్ణోత్సవం



ప్రదర్శనలో చిత్రాలు

అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో కళాపీఠం, ఇన్‌టాక్ సంయుక్త నిర్వహణలో కళాపీఠం స్వర్ణోత్సవం ఉత్సాహంగా సాగింది. ఆదివారం తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ప్రసిద్ధ చిత్రకారుల కళా ప్రదర్శనలు, శిబిరం ఆకట్టుకున్నాయి. అనంతరం సభకు కళాపీఠం అధ్యక్షుడు ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ప్రముఖ చిత్రకారులకు మెమెంటోలను అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాపీఠం ఉపాధ్యక్షుడు చెరువు రామకృష్ణమూర్తి, కార్యదర్శి ఎస్. విజయ్‌కుమార్, ఉస్మాన్‌ఖాన్, చిత్రకారులు పాల్గొన్నారు.

– పాత గుంటూరు







అర్చకుని అదృశ్యం

తెనాలిరూరల్: పురోహితుడు అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బాపట్ల జిల్లా అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన 33 ఏళ్ల శంకరశర్మ అర్చకత్వం చేస్తున్నారు. ఈ నెల 6న తెనాలి రైల్వేస్టేషన్‌కు వచ్చిన అతను కనబడకుండా పోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు త్రీ టౌన్ ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్ తెలిపారు.

దుకాణాల తనిఖీ

తెనాలిరూరల్: మండలంలోని పెదరావూరు, జగ్గడిగుంటపాలెంలోని బడ్డీకొట్లను ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ఆదివారం తనిఖీ చేశారు. బడ్డీకొట్లలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించినట్టు ఎస్ఐ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.